## లోక్‌సత్తా కృషితోనే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు విడుదల

**- ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ రామదాసుగౌడ్**

**దేవనకొండ,నవంబరు 25,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని సుమారు 3వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు గడిచిన 9నెలల నుండి జీతాలు అందక విలవిల్లాడుతుంటే లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జి చొరవ తీసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేసి విజయం సాధించారని లోక్‌సత్తా పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఇ రామదాసుగౌడ్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలోని వైద్య విధాన్ పరిషత్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు జీతాలు అందక పడుతున్న ఇబ్బందులను రాష్ట్ర ఆప్కాస్ ఎండి వాసుదేవరావు,డైరెక్టర్ మెడికల్ అండ్ హెల్త్(డిఎంఈ) కమీషనర్ వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఇతర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్తంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యేటట్లు చేశారని దాని ఫలితంగా డిసెంబరు 1వ తేదీ నుండి జీతాలు అందుతాయని రాష్ట్ర ఆప్కాస్ కార్యాలయం నుండి తమ పార్టీ అధినాయకత్వానికి సమాచారం అందించారని తెలిపారు. గతంలో కూడా తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి చొరవతో కరోనా సమయంలో పనిచేసిన వైద్యుల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు బకాయిలు ఇప్పించడం జరిగిందని వారు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**కోడుమూరు , నవంబర్ 25 ప్రభాతవార్త :** స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఎర్రకోట స్టేయిన్ జాన్సన్ ఫార్మసీ కాలేజి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. ఈ శిబిరంలో చికిత్సల కోసం వచ్చిన రోగులకు ఉచితంగా బి.పి,షుగర్,హిమోగ్లోబిన్‌లకు సంబందించిన చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు సర్పంచ్ భాగ్యరత్న,మాజీ సర్పంచ్ సి.బి లత, ఫార్మసీ కాలేజీ అధ్యాపకులు గోపాల్,వినోద్, విద్యార్థినులు విమల,నేహ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమఠానికి రూ.10 లక్షలు విరాళం

**- దాతలను ఆశీర్వదించిన పీఠాధిపతి**

**మంత్రాలయం,నవంబర్ 25,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి ఓ భక్తుడు రూ.10 లక్షలు విరాళం అందించినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు శుక్రవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు హైదరాబాద్ పట్టణానికి చెందిన సి.హెచ్ వెంకటేశ్వర్‌రావు శ్రీమఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యాదానానికి ఈ నగదును చెక్ రూపంలో ఇచ్చినట్లు చెప్పారు.అదేవిధంగా మండ్య పట్టణానికి చెందిన ఎం.ఎం.రఘు నందన్ అనే భక్తుడు రూ.60,000 విరాళం అందజేసినట్లు సెలవిచ్చారు.వెండి రథోత్సవ నిర్మాణానికి ఈ నగదు ఇచ్చినట్లు పేర్కొన్నారు.వీరిని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు రాఘవేంద్రస్వామి మొమెంటో,పట్టువస్త్రాలు, పరిమళ ప్రసాదం,ఫల,పుష్ప,మంత్రాక్షితలిచ్చి ఆశీర్వదించారు.

## విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**- ఆర్డీఓ మోహన్‌దాస్**



**తుగ్గలి,నవంబరు 25,ప్రభాతవార్త :** విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అని విద్యార్థులు కష్టంతో కాకుండ ఇష్టంతో చదవాలని పత్తికొండ ఆర్డీఓ మోహన్ దాస్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని గిరిగెట్లలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు,డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్‌లు తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## చిరకాల కోరిక నెరవేర్చిన ఘనత వైసిపి

**- ఉపసర్పంచ్ ప్రమీళమ్మ**

**మద్దికెర,నవంబరు 25,ప్రభాతవార్త :** మండలంలో నీటి కొరత అధికంగా ఉన్నప్పటికీ గతంలో ప్రభుత్వాలు మారినా నీటి కొరత ఏ ప్రభుత్వము,పాలకులు పట్టించుకోలేదని ప్రస్తుత వైసిపి హయాంలో ఎడారిగా ఉన్నటువంటి మండలాన్ని జలకళతో సస్యశామలం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఉప సర్పంచ్ ప్రమీళమ్మ అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఎమ్మెల్యే శ్రీదేవి సహకారంతో మండలంలో కనివిని ఎరుగని రీతిలో నీటి సమస్యకు పరిష్కారం చూపిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని నేడు మండల కేంద్రంలో పుష్కలంగా బోరు నందు నీరు ప్రవహిస్తుందన్నారు. హంద్రీనీవా ద్వారా మండలంలో చిన్న,సన్నకారు రైతులకు సాగునీరు సంపూర్ణంగా అందించడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామంలో వీధివీధికి తాగునీటి కొరత లేకుండ ఇంటింటికి నీటిసరఫరా పుష్కలంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ రామాంజనేయులు,ఎంపిటిసి గద్దల ఆంజనేయులు,గంధం చంద్ర,రాజశేఖర్ తదితరులున్నారు.

## వైఎస్సార్ జగనన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయండి

**- ఎంపిడిఓ అల్లాబకాష్**



**ఆలూరు,నవంబరు 25,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ జగనన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఓ అల్లాబకాష్ అన్నారు. శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో హౌసింగ్ అధికారులు,సచివాలయ ఉద్యోగులతో,థర్డ్‌పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు థర్డ్ పార్టీలకు నిర్మాణ భాద్యతలు అప్పజెప్పి త్వరితగతిన పూర్తిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ హేమసుందర్,వెలుగు ఏపిఎం ఆంజనేయులు పాల్గొన్నారు.

## రోజురోజుకు మహిళలపై పెరిగిపోతున్న హింస

**- ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేళమ్మ**



మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేళమ్మ

**ఆలూరు,నవంబరు 25,ప్రభాతవార్త :** మద్యం,మత్తు పదార్థాలపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో మహిళలపై రోజురోజుకు హింస పెరిగిపోతుందని ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేళమ్మ మండిపడ్డారు. శుక్రవారం పట్టణంలోని ప్రైవేటు జూనియర్ కళాశాలలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం(ఐద్వా)ఆధ్వర్యంలో ఐద్వా జిల్లా నాయకురాలు షేకున్‌భీ అధ్యక్షతన మద్యం,మత్తు పదార్థాలను నివారించాలి-మహిళలపై,మైనర్ బాలికలపై అత్యాచారాలు,దాడులు అరికట్టాలి అనే అంశంపై సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథులుగా మండల ఎంఈఓ కోమలాదేవి,ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేళమ్మ, జిల్లా కోశాధికారి పిఎస్ సుజాతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలివేళమ్మ మాట్లాడుతూ హింసా వ్యతిరేక దినం సందర్భంగా ఐద్వా పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా హింసా వ్యతిరేకదినం నవంబరు 25నుండి డిసెంబరు 10మానవ హక్కుల దినోత్సవం వరకు 16రోజుల పాటు ఐద్వా ఆధ్వర్యంలో సభలు,ర్యాలీలు,సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలపై హింస పెరిగిపోతుందని మద్యం,మత్తు పదార్థాలపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతోనే హింసాత్మక సంఘటనలు జరుగుతున్నాయన్నారు. రోజుకు 26అత్యాచారాలు,సగటున గంటకి 49నేరాలు మహిళలపై జరుగుతున్నాయని మహిళలను రక్షించాల్సిన చట్టాలు ధనవంతులు,అధికార పక్ష నాయకులకు చుట్టాలుగా మారి భాదిత మహిళలకు న్యాయం జరగడం లేదన్నారు. హింస పెరగడానికి కారణమైన మద్యం మత్తు మందులు నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మహిళల పట్ల హింసను తగ్గించే చిత్తశుద్ధి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటే తక్షణమే అన్ని రకాల మత్తు పదార్థాలను పూర్తిగా నిషేదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గురునాథ్,ఎస్‌ఎఫ్ఐ గర్ల్స్ మండల ఉపాధ్యక్షురాలు మహాలక్ష్మి,సుమలత,ఉమామహేశ్వరి,డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మైనా,ఉపాధ్యక్షుడు గోవర్ధన్,విద్యార్థులు పాల్గొన్నారు.

## సమతా భావనను పెంచేది హైందవ ధర్మమే..!

**- డాక్టర్ మల్లు వెంకటరెడ్డి**



**హోళగుంద,నవంబరు 25,ప్రభాతవార్త :** తాను ఎంచుకున్న ఏ ఆరాధ పద్దతిలోనైనా ముక్తిని పొందవచ్చునని అన్ని ఆరాధన పద్దతులను అన్ని ఆచార వ్యవహారాలను గౌరవించేది ప్రపంచంలో హైందవ ధర్మం ఒక్కటేనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వందవాగిలి గ్రామంలోని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుండి నిర్వహిస్తున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా చివరి రోజు ముత్తయిదువులచే సామూహిక కుంకుమార్చన మరియు గోపూజ,నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ధార్మిక ప్రవచకులు బైలూరి యోగేష్ ప్రభు మాట్లాడుతూ ప్రపంచం శాంతి సుస్థిరతలతో ఉండాలంటే సనాతన భారతీయ హైందవ ధర్మాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తితిదే హిందూ ధర్మ ప్రచార మండలి సభ్యులు న్యాయకంతి భీమిరెడ్డి,శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థాన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు హెబ్బటం నారాయణరెడ్డి, గ్రామసర్పంచ్ కురువ శేషన్న,వీరేష్ యాదవ్,గ్రామపెద్దలు విశ్వనాథ్‌రెడ్డి,హెచ్ మల్లికార్జునరెడ్డి,యం మధుసూదనరెడ్డి,బి మంజునాథ్‌రెడ్డి,డి రామస్వామి, గోపాల్‌రెడ్డి,రామలింగారెడ్డి,డి ఆంజనేయులు,విష్ణువర్ధనరెడ్డి,ధార్మిక సంస్థల ప్రతినిధులు కాలూరామ్,ప్రతాప్ స్వామి, ఈరన్న,భీమేష్,శ్రీవారి సేవకులు రాధమ్మ,వివిధ గ్రామాల నుండి శ్రీవారి సేవకులు,భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలోని భక్తులందరి సహకారంతో భక్తులందరికి అన్న సంతర్పణ చేశారు.

## వైన్‌షాపులో సేల్స్‌మెన్ ఎక్కడ..?

**- బ్లాక్‌లో అమ్ముకుంటున్నారా..?**



**పత్తికొండ,నవంబరు 25,ప్రభా తవార్త :** పట్టణంలోని ఆదోని రోడ్డులో ఉన్న వైన్ షాపులో సేల్స్‌మెన్లు లేక మందుబాబులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పట్టణంలో రెండు వైన్‌షాపులు ఉన్నాయి. వాటిలో ఒకటి ఆదోని రోడ్డులో ఉన్న వైన్‌షాపులో ముగ్గురు సేల్స్‌మెన్‌లు,ఒక సూపర్‌వైజర్ ఉండాలి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా వైన్‌షాపులో సేల్స్‌మెన్ ఉండడం లేదు. వైన్‌షాపులో పనిచేస్తూ ఇతర కార్యక్రమాలు చూసుకుంటూ ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నారు. పత్తికొండలో మాత్రం రెండు బ్రాండ్లు మాత్రమే దొరుకుతాయి. మిగతా బ్రాండ్లు ఏమైనట్లు అని అడిగితే స్టాక్‌లేదు అని చెబుతున్నారు. నియోజకవర్గ పరిధిలో అన్ని వైన్‌షాపుల్లో కావాల్సిన బ్రాండ్లు దొరకుతుంటే పత్తికొండలో మాత్రం దొరకడం లేదు. సేల్స్‌మెన్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు తరలించి బ్లాక్‌లో అమ్ముతున్నట్లు సమాచారం. వైన్‌షాపుకు స్టాక్ వచ్చిన గంటలోపే సరుకు మాయమైతుంది. సంబంధిత అధికారిని వివరాలు అడిగితే వైన్‌షాపు దగ్గర ఆ సమయంలో ఉన్నారా..లేరా..అని ఫోటోలు ద్వారా మాకు సంబంధించిన సిఐ అప్‌లోడ్ చేయండి సేల్స్‌మెన్‌లు రకరకాల కారణాలు చెబుతారని స్థానిక రాజకీయ నాయకుల దగ్గర ఉంటామని చెబుతున్నారన్నారు. జిల్లా సంబంధిత అధికారులు తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు,మందుబాబులు కోరుతున్నారు.

## మార్చిచివరి దాకా.. హంద్రీనీవా సాగునీరు అందించాలి



ధర్నాలో మాట్లాడుతున్న జనసేన ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప

**దేవనకొండ,నవంబరు 25,ప్రభాతవార్త :** హంద్రీనీవా సాగునీటి సరఫరాలో రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి మార్చి చివరి వరకు సాగునీటిని విడుదల చేయాలని ఆలూరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ దగ్గర భారీఎత్తున జనసేన కార్యకర్తలతో కలిసి హంద్రీనీవా నీటిని మార్చి వరకు విడుదల చేయాలని కోరుతూ రాస్తారోకో,తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు స్థానిక మంత్రి మార్చి నెల చివరి వరకు నీళ్లు ఇస్తామని ప్రకటన చేసినప్పటికీ హంద్రీనీవా అధికారులు మాత్రం డిసెంబరు నెల వరకే నీటి విడుదల అంటూ సర్క్యూలర్ జారీ చేయడం ఏంటని ప్రశ్నించారు. మండలంలో రబీ సీజన్‌కు సంబంధించి రైతులు 9వేల ఎకరాల్లో పంటలు వేసినప్పటికీ హంద్రీనీవా అధికారులు డిసెంబరు వరకే సాగునీరు విడుదల అని జారీ చేసిన జీఓ చూస్తుంటే పంట చేతికందే వరకు నీళ్లు అందుతాయో లేదో అన్న నిస్సహాయతలో రైతులు ఉన్నారన్నారు. అలాగే దేవనకొండలోని పలు కాలనీలలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జనసేన పార్టీ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. మండల రైతాంగానికి మంత్రి ఇచ్చిన హామీ మేరకే మార్చి చివరి వరకు రైతులకు హంద్రీనీవా సాగునీరు విడుదల చేయాలని కోరారు. జనసేన మండల అధ్యక్షులు మగ్బుల్,బడే సాబ్, మహిళా మండలాధ్యక్షురాలు సరోజ,మండల నాయకులు ఆంథోని,నందు, రామలక్ష్మన్న, నాగరాజు,నాయకులు,జనసైనికులు,రైతులు,మహిళలు, పాల్గొన్నారు.

## ఎస్‌సి హాస్టల్‌లో సమస్యలు పరిష్కరించాలి




**ఆస్పరి,నవంబరు 25,ప్రభాతవార్త :** ఎస్‌సి హాస్టల్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని టిఎన్ఎస్ఎఫ్ ఆలూరు తాలుక అధ్యక్షులు తలారి సిద్దప్ప డిమాండ్ చేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌గోపాల్, ఆలూరు ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు సంక్షేమ హాస్టల్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆస్పరిలోని ఎస్‌సి హాస్టల్‌ను టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వడ్డే పెద్దయ్య ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు హాస్టల్‌ను పర్యవేక్షించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్టల్‌లో విద్యార్థులకు సరైన సదుపాయాలు కల్పించడం లేదన్నారు. హాస్టల్‌లో మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేకపోవడం కిటికీలు,తలుపులు,ఫ్యాన్లు,కరెంటు వసతులు సక్రమంగా లేకపోవడం, ప్రభుత్వం నుండి ఎటువంటి కాస్మోటిక్ చార్జీలు ఇవ్వడం లేదని విద్యార్థులు వాపోయారన్నారు. భోజనాలు కూడా నాసిరకంగా ఉన్నాయన్నారు. తక్షణమే ప్రభుత్వం చొరవచూపి హాస్టల్‌లో అన్ని వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ ఆలూరు ఉపాధ్యక్షుడు రవితేజ,ఆస్పరి మండల అధ్యక్షుడు రాఘవేంద్ర,వీరేంద్ర,ఉదయ్‌కిరణ్,నాయకులు అనిల్,ఓబులేష్ తదితరులున్నారు.

## భళా..భళా..వృషభరాజా..!

**- 5గంటల్లో 10ఎకరాలలో వేరుశనగ విత్తనం**



**దేవనకొండ,నవంబరు 25,ప్రభాతవార్త :** ఒక జాతి ఎద్దులు సాధారణంగా రెండు ఎకరాలు లేక మూడు ఎకరాల్లో వేరుశనగ విత్తనం వేయడం సహజం. కానీ దేవనకొండ మండలం కప్పట్రాళ్లకు చెందిన ఒక జత ఎద్దులు గ్రామ సమీపంలో 5గంటల్లో 10ఎకరాల విస్తీర్ణంలో వేరుశనగ విత్తనం వేసి భళా..భళా..వృషభ రాజ అనిపించాయి. కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన బోయ ముని రంగయ్య అనే రైతు ఎద్దులు తన పొలంలో 10ఎకరాల విస్తీర్ణంలో ఉదయం 5.30గంటల నుండి మధ్యాహ్నం 10.30గంటల వరకు వేరుశనగ విత్తనం వేశాయి. బోయ ముని రంగయ్య చిన్నప్పటి నుంచి మేలైన వృషభాలను పెంచుకుంటూ వ్యవసాయంలో దూసుకుపోతున్నాడు. ఈ దృశ్యాలను చూడడానికి చుట్టుపక్కల గ్రామాల రైతులు తండోపతండాలుగా తరలివచ్చారు. సాయంత్రం వృషభాలను మెచ్చుకుని ఊరేగించారు.

## లక్ష మంది భక్తులు యాగంటి సందర్శన

**బనగానపల్లెరూరల్,నవంబర్25,ప్రభాతవార్త:** మండలంలోని సుప్రసిద్ధ శైవక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర ఆలయాన్ని లక్ష మందికి పైగా భక్తులు సందర్శించారని ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డిలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీకమాసం ముగిసిన అనంతరం శుక్రవారం నాటికి కార్తీకమాసానికి సంబంధించిన గణాంక వివరాలను ఈవో ప్రకటించారు. యాగంటి ఆలయాన్ని ఈ ఏడాది కార్తీకమాసంలో రికార్డుస్థాయిలో లక్ష మందికి పైగా భక్తులు సందర్శించారని వారు తెలిపారు.అలాగే ఈ మాసానికి సంబంధించి రూ.34,88,338లు ఆదాయం సమకూరినట్లు వారు తెలిపారు.గతంలో లేని విధంగా ఈసారి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి తమ సోదరుడు కాటసాని రామిరెడ్డితో కలిసి యాగంటిక్షేత్రంలో కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని దేవాదాయశాఖ సహకారంతో కలిసి నిర్వహింపజేసినట్లు వారు తెలిపారు.టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి,ఈవో ధర్మారెడ్డిల చొరవతో యాగంటిక్షేత్రంలో అరుణగిరి తరహాలో కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇలా ఈ కార్యక్రమం కార్తీకమాసంలో సోమవారం పూజలు,కార్తీక స్నానాలు,కార్తీక దీపారాధనకు భక్తులు ఇతర ప్రాంతాల నుండి విశేషంగా తరలివచ్చారు.30రోజులపాటు యాగంటిక్షేత్రం భక్తులతో కిటకిటలాడింది.అలాగే ఆదాయం కూడా రూ.35లక్షల వరకు సమకూరిందని వారన్నారు.దేవాదాయశాఖ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డిలు ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి,కాటసాని రాంభూపాల్‌రెడ్డిలకు,ఇతర ప్రభుత్వ శాఖల అధికారులకు, పోలీస్ సిబ్బంది, అలాగే పాత్రికేయులకు సహకరించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



## పొలం బడి ద్వారా రైతులకు అవగాహన



**నందవరం, నవంబరు 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కైరవాడి గ్రామంలో ఏడిఏ మహమ్మద్ ఖాద్రి, మండల వ్యవసాయఅధికారి స్రవంతి రైతులకు వరి, కంది, మిరప పంటలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి ఎల్ వరలక్ష్మి హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పంటలో చీడ పీడలు వాటి నివారణ చర్యల గురించి రైతులకు సలహాలు, సూచనలు తెలిపారు. ప్రస్తుతం వరి, కంది, మిరప పంటలు పూత, కాయ దశలో ఉన్నందున రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులు రైతులకు వివరించారు. పురుగు నివారణ కోసం తగిన మందులు పిచికారి చేయడం వల్ల వాటిని అరకట్టవచ్చన్నారు. జిల్లా వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాల ద్వారా రైతులు మంచి పంట దిగుబడి సాధించవచ్చని వారు తెలియజేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పంటలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు రైతులకు తెలియజేశారు. పురుగు మందులు ఎక్కువ వాడరాని సేంద్రియ వ్యవసాయంపై మొగ్గుచూపాలని రైతులను కోరారు. ప్రస్తుతం వరి పొలాల్లో ఎండాకు తెగులు ఎక్కువగా ఉందని దీని నివారణ చర్యలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా వనరుల వ్యవసాయ అధికారి శ్రీధర్, నాగలక్ష్మి, కెవికె అధికారి లక్ష్మణ్,ఉద్యాన అధికారి శ్రీవాణి, సురేంద్రగౌడ్, రైతులు అబ్బిరెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు బందోబస్తు సంతమార్కెట్ నిర్వహణ



**జూపాడుబంగ్లా ,నవంబర్ 25 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని వివాదస్పద స్థలంలో శుక్రవారం ఉదయం పోలీసు బందోబస్తు సంతమార్కెట్ నిర్వహించారు. గ్రామం మద్యలో నిర్వహిస్తున్న సంతమార్కెట్‌ను కరోన వల్ల ఫారమ్ భూములల్లోకి పంచాయితీ అధికారులు మార్చారు. అయితే గతంలో నిర్వహిస్తున్న సంతమార్కెట్ స్థలం ఆక్రమణ గురికావడం, ఆ స్థలంలో ఆక్రమంగా కట్టాడాలు కట్టడంతో వివాదం తలెత్తిన విషయం తెలిసిందే. మార్కెట్ స్థలాన్ని అక్రమించిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆక్రమణదారులు ఉదయం సంతమార్కెట్ నిర్వహిచకుండా అడ్డకోవడంతో ఎస్ఐ వెంకటసుబ్బయ్య వారిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో గ్రామస్థులంతా ఏకమై సంతమార్కెట్‌లోని అక్రకట్టాడాలను తొలగించి సంతమార్కెట్ ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు ఉద్రికత్తల మద్య పోలీసుల ఆధ్వర్యంలో సంతమార్కెట్ ఏర్పాటు చేయడంతో గ్రామస్థులు ఊపిరిపీల్చుకున్నారు.

## భక్తకనకదాసు జయంతి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



**మద్దికెర,నవంబరు 25,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని కురువ సంఘం నాయకులు ఈ నెల 27న భక్తకనకదాసు 535వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ప్రతి ఏటా ఈ వేడుకలను సంప్రదాయబద్దంగా నిర్వహిస్తూ ఉండేవారని అదేవిధంగా ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా నిర్వహించడానికి జిల్లా నలుమూలల నుండి కురుబ సంఘం నాయకులు,పెద్దలు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావడం జరుగుతుందన్నారు. కావున మండల కేంద్రంలో పెద్దఎత్తున కార్యక్రమాలను ఏర్పాట్లు చేయడం జరిగిందని సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, మార్కెట్‌యార్డు చైర్మన్ పక్కీరప్ప,లక్ష్మినారాయణ,గద్దం రామాంజనేయులు, శివ,ఉదయ్‌కుమార్,నాగరాజు,నరసింహులు తదితరులున్నారు.

## సమాజంలో లింగ వివక్షతను రూపుమాపాలి : ఏపిఎం జయశ్రీ



**మంత్రాలయం,నవంబర్ 25,ప్రభాతవార్త:** ప్రస్తుత సమాజంలో లింగ వివక్షతను రూపుమాపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏపిఎం జయశ్రీ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో లింగ వివక్షత వ్యతిరేక జాతీయ స్థాయి ప్రచార కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ ఈ నెల 25 నుండి డిసెంబర్ 23వ తారీఖు వరకు లింగ వివక్షతపై వివిధ రకాల కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు మండలస్థాయి వర్క్‌షాప్‌తో ప్రారంభించినట్లు చెప్పారు. వివిధ శాఖల అధికారులతో ప్రతిజ్ఞ,పాఠశాలలు,కాలేజీలలో అవగాహన సదస్సులు నిర్వహించడం,నినాదాలు చేయడం,మైక్‌లలో చెప్పడం,ఫిల్మ్‌షో,రంగోళి నిర్వహణ తదితర కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. అంతకుముందు శ్రీ రాఘవేంద్ర సర్కిల్‌లో లింగ వివక్షతపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రభావతి,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**ఆలూరు,నవంబరు 25,ప్రభాతవార్త :** పట్టణంలో సిఎస్ఐ చర్చిలో,మొలగవల్లి కొట్టాల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు క్రిస్మస్ సోదరులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలూరు సిఎస్ఐ చర్చి ఫాదర్ రెవరెండ్ దేవదానం మాట్లాడుతూ యేసుక్రీస్తు జన్మదినం పండుగను డిసెంబరు 25న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారన్నారు. ముందస్తుగా ఈ వేడుకలు జరుపుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి దేవదానం,జాను,రాజన్న, విజయరాజు,రాజశేఖర్,ఏసురత్నం,విజయ్ తదితరులున్నారు.



